# నేడు ప్రపంచం

## కాంగోలో నూతన పరిణామం: ఐరాస బాధ్యత

కాంగో స్వాతంత్ర్యం పొందినప్పటి నుండీ కన్చిన పరిణామాలు లేవు. నేడు ప్రధాని లుంబా అధ్యక్షుడు కసవూబాల మధ్య తలెత్తిన వివాదంవల్ల ఉత్పన్నమవుతూన్న పరిణామం ఒకటి. కాంగో ప్రస్తుత పరిస్థితికి ఆ తరంగిక రాజకీయ వారణాలను మూర్చి ఏమిచెప్పకున్నా భద్రతా మండలి తీర్మానానంతరం కాంగోలో ప్రకటించిన విశ్వరాజ్య సమితి బాధ్యత కూడా ఇందులో ఇమిడివున్నప్పటికిని గుర్తించాలి గుర్తించడమే గాదు. నిష్పక్షిక పరిశీలన జరిపితే ప్రస్తుత అల్లకల్లోలానికి ఐరాసకే ప్రధాన బాధ్యతంతా అన్న తప్పు లేకపోయినా.

ప్రస్తుతదశలో కాంగో రాజ్యాధినేత లిలియుపూరా పదవుపరం నిందారోపణలు చేసుకొన్నట్లు కనపడినా, ప్రధాని లుంబా పైఖరే (యువ ప్రధాని అయినప్పటికీ) ప్రపంచానికి స్పష్టంగా అవుపిస్తోంది తన ప్రధాని పదవి లభించకపోవడమే గాక ఆ పార్టీ నాయకుడూ అధ్యక్షుడూ అయిన కసవూబూ కాంగో సమైక్యత కన్నా ప్రధాని అయ్యేటి కాంగో ప్రధాని లుంబా ఐరాస ప్రత్యేక ప్రతినిధి ఒక లేఖలో వివరించినట్లు భద్రతామండలి తీర్మానానికి మాత్రమే ఐరాస కట్టుబడివుండాలి కాగా మెంటు నియమించిన ఒకేఒక కేంద్ర ప్రభుత్వంలో సన్నిహితంగా నిమ్మపడుతూ కసవూబిస్తూ, తన కర్తవ్యాన్ని నెరవేర్చవలసినదిగా ఐరాస సిబ్బందికి వెళ్ళడంటే అక్కడికి వెళ్ళి కాంగో సమైక్యతను కాపాడ్డానికి మాత్రమే కృషి చేయాలని ఈ ప్రకటన కాస్త్యం.

ఇక్కడ సమయంలో ఐరాస కల్లబరో ప్రమాదం కూడా వుంది. కాంగోలో లుంబా ప్రభుత్వం పాశ్చాత్యవాద వ్యతిరేక పోరాటం నడుపుతుండడం ఇష్టంలేని సామ్రాజ్యవాద వర్గాలు, వారి సన్నిహితులూ కాంగోలో దట్టమైన ప్రభుత్వానికి ఆటంకం కల్పించాలందు ఒక సన్నగడ సన్నుతున్నారు. ఈ విషయంలో అమెరికా ప్రధాన పాత్రధారిగా వుంది కాంగోను ఐరాస ధర్మకర్తృత్వ పాలనక్రింద వుంచాలన్నదే ఆ ప్రయత్నం దాని కన్నుపడే ఐరాసలో తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి ఇందుకు ఐరాస అమెరికా పలుకుబడికిచెంద ఏర్పర్చిన కాంగో "పారామిలిటరీ పోలీసా కమిటీ" ప్రభుత్వ సోపానంగా వుంది అందువల్ల ఈతరుణంలో ఐరాస అసమంజసమైన అసాధారణాధికారాన్ని నిరాకరించాలన్నా, ఎదురోధాలన్నా ఒకేఒక మార్గం వుంది అదే - కాంగోలోని ఐరాస కార్యకలాపాలను ఆసియా - ఆఫ్రికా దేశాల ప్రతినిధులతో కూడిన పర్యవేక్షక సంఘం పటిష్టపరిస్తూంచాలన్న 14 రాజ్యాల ప్రతిపాదన. ఇరుకక్షాన్ని మరో మార్గం లేదు అదేదో జరుగుదంటే అది మరో దుస్సంఘటనకు దారితీసే ప్రమాదం వుంది. కాబట్టే ఈ కనీస కోర్కెనైనా ఐరాస అంగీకరించి తీరాలి.

ప్రసాద్.

సెప్టెంబర్ 8

# 10. అయొడీన్

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

అయొడీన్ చాలా అరుదైన మూల పదార్థం భూమి పైపొరలోని పదార్థంలో అదిగోటికిఒకటి. రెండు వంతులు మాత్రమే ఉన్నది అయినా కూడా అది సర్వత్రా వ్యాపించి ఉన్నది. ఎంత సూక్ష్మంగా అయినప్పటికీ ఇది ప్రతిచోటా ఉంటూ సర్వాంతర్యామి లాగా ఉన్నది. రాళ్ళలోనూ, నల్లకాలలోనూ దీనిఅణువులు నిండుగా ఉన్నాయి సముద్రజలంలో అయొడీన్ నిండుగా ఉన్నది నేలలోనూ, ప్రజాహారాలలోనూ మరింతా, ప్రాణుల శరీరాలలోనూ, వెంట్రుకలలోనూ ఇంతా మరింత అయొడీన్ ఉన్నది గాలిలోనుండా అయొడీన్ వాయువూపంలో ఉన్నది, దానిని మనం పీల్చుతున్నాం, మనం ఆహారపానీయాలలో అయొడీన్ ఉంటున్నది. అయొడీన్ లేనిదే మనం లేనంతలే.

అయొడీన్ లోపించకుండాగాని, అది చిన్న పరిమాణం ఉండి, లోపించినా పెరుగుతుంది అయొడీన్ పరిమాణం దట్టమైన బూడిద రంగుగా ఉంటూ దాటిని పెచ్చుబెట్టి పట్టుతో అవిద్రవించకుండానే ఆవిరయాలం పొందుతాయి ఈ ఆవిరి అందమైన ఊదారంగుగా ఉంటుంది అయొడీన్ లక్షణాలు పట్టుకు సాధారణంగా తెల్లగా ఉప్పులాగా వుంటాయి. కొన్ని మాత్రం లేతపసుపుపచ్చరంగులో లేకుండా ఉంటాయి

అయొడీన్ గాని, దాని లవణాలుగాని గనులలో దొరకవు భూమి పలుపొరలు పొట్టుపూర్వమే అయొడీన్, క్లోరిక్ లాంటి పదార్థాలు గాలి పొరలో చేరిపోయాక తరవాత కాలక్రమేణ సముద్రజలంలోకి చేరాయని శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు

అయొడీన్ గాలి ఎగుపపొరలలో కంటె దిగువపొరలలో హెచ్చుగా చేరి ఉన్నది ఆ కారణం అతలి నుంచి భూమిపై పడే ఉల్కలలో కూడా అయొడీన్ ఉంటున్నది. సూర్యుడి వాతావరణంలోనూ, నక్షత్రాల వాతావరణంలోనూ అయొడీన్ జాడలు కనిపెట్టడానికి శాస్త్రవేత్తలు చేసే కృషి ఇంకా ఫలించలేదు సముద్రజలాలలో లీటరుకు రెండుమిల్లీగ్రాముల అయొడీన్ ఉన్నది.

సముద్రంలోని అయొడీన్ సముద్రపు నాచులూనూ, సముద్రపు పాచి (స్పాంజి) లోనూ పుష్కలంగా చేరుతుంది. ముఖ్యంగా సముద్రపు పాచిలో పదార్థంతో, పన్నెండోవతో అయొడీన్ ఉంటుంది అయొడీన్ భూసారాన్ని పెంచుతుంది అందుచేత సముద్రపు నాచును ఎరువుగా వాడతారు కొందరు దాన్ని ఆహారంగా తింటారు కూడా

"టించర్ అయొడీన్" ప్రతిఇంట్లోనూ ఉండితీరవలసిన మందు. గాయాలూ తగిలినప్పుడు "టించర్ అయొడీన్" కావాలి. ఎందుకంటే అయొడీన్ రక్తస్రావాన్ని నిలుపుతుంది క్రిములను నాశనం చేస్తుంది కొన్ని దేశాలలో ముసలివాళ్లు పొలాలో అయొడీన్ టించర్ కొద్ది చుక్కలు వేసుకుని తాగుతారట కాని అయొడీన్ చుక్కలు జాస్తిగా తాగితే ప్రాణాపాయమనీ, అది విషమనీ హెచ్చరించాలి

అయినా కొద్ది మొత్తాలలో అయొడీన్ మనకు అవసరమైన మేలు చేస్తున్నది. మన శరీరాలలో అయొడీన్ లోపించినట్టయితే గండమాల రోగం వస్తుంది. కొన్ని దేశాలలో ఈ రోగం కలిగి వుంటుంది అటువంటి ప్రాంతాలలో జనంతాగే నీటిలో అయొడీన్ తక్కువగా వుంటుందని నిరూపించవచ్చు గడముల్లరోగానికి అయొడీన్ లవణాలతో చికిత్స చేస్తారు

హోమియోపతి వైద్యంలోకూడా అయొడీన్ (అయోడియం) చాలా ముఖ్యమైన మందు హోమియోపతి ఔషధాలలో మందు చాలా సూక్ష్మంగా ఉంటుంది అటువంటి మోతాదులో హోమియోపతి వైద్యులు గ్రంథులకు వచ్చే జబ్బులకోసం ఇంకా ఎన్నో వ్యాధులను నివారణ చెయ్య గలుగుతున్నారు

ఇప్పుడు పరిశ్రమలలో కూడా అయొడీన్ విరివిగా ఉపయోగపడుతున్నది

శాస్త్రవేత్తలు అయొడీన్‌ను 1813 లో కనిపెట్టారు కాని ఈ 150 ఏళ్ళలోనూ వారు దానిని గురించి సమగ్రంగా తెలుసుకోలేదని చెప్పాలి. అది వారిని అనేక రహస్యాలు చిక్కుబడి పెడుతున్నది మూలపదార్థాల పట్టికలలో అది ఉండవలసిన స్థానంలో లేదు అన్ని పదార్థాలూ తరతరం స్థానాలలో ఉండగా ఇదిమాత్రం ఎందుకు వేచీ పెడుతున్నదో శాస్త్రజ్ఞులు తెలుసుకోలేదు దీనికి దిశువగా ఉండవలసిన మరొక మూలపదార్థం శాస్త్రవేత్తలకు ఇంతవరకు అంతేచిక్కలేదట అది అయొడీన్‌కంటె కూడా వేచీఖోరుగా కనిపిస్తుంది!

యుద్ధకాలంలో పొందిన ఘనతకంటే శాంతి కాలంలోనే భారతీయ సైనికులు విశేషాలలో ఎక్కువ ఘనత పొందారని కాంగో అస్థిరతి నిర్మించేందుకు వెళుతున్న భారతీయ సైనిక వైద్యాధికారుల సమీక్షకుడు త్రివ్స్లమోనాక్ న్యూఢిల్లీలో సైద్ధాంతం అన్నారు

## ఎడేశి గుత్తకంపెనీల గుండెల్లో హడలుపుట్టిస్తున్న కాంబే!

## 3. మన దేశంలోనే మన మాట చెల్లుబడి అవదా?

### పారిశ్రామిక విధాన తీర్మానాన్ని దెబ్బకొట్టడానికి విదేశ నూనె కంపెనీల కుట్ర

దేశభక్తి, జాతీయాభిమానం ఉండే దాకా కాకపోతేనా, విదేశీ పరిపాలనలో హాటు విదేశీఆర్థికపెత్తనంకూడా పోవాలని కోరకూడదు. అసలు ఆర్థిక స్వాతంత్ర్యంలేనిదే రాజకీయ స్వాతంత్ర్యం సుస్థిరంగా మనగలదనికూడా మన కందరకూ తెలుసు ప్రధాని నెహ్రూగారు ఈ విషయాన్ని నిరంతరం మనకు బోధించుతూనే ఉంటారు!

ఇట్టి పరిస్థితుల్లో విదేశీ పెట్టుబడి దారుల చర్యలకు సిద్ధపడుతుయిచ్చేవారిని, మన ఆర్థిక వ్యవస్థపై ఇంకా వారి పెత్తనం కొనసాగాలని కాంక్షించే వారిని ఏమనాలి? దేశభక్తి జాతీయాభిమానానికి దూరమనీ, జాతీయ ప్రయోజనాలను తమ స్వార్థ ప్రయోజనాలకోసం అమ్మివేయడానికి వెనుదీయని దేశద్రోహులనీ, జాతీయ వ్యతిరేకులనీ అనకతప్పదు. ప్రజలు మరు వారి నిజస్వరూపాలను చీల్చి ఎండకట్టాలి.

కాని దురదృష్టవశాత్తు ప్రధాని నెహ్రూ, పండిత పంత్ వెందలైన వారి దృష్టికి ఇటువంటి దేశద్రోహులు, జాతీయ వ్యతిరేకులు రాకపోకడం, ఎవరైనా నిజంగా దేశ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెలపక్కుతున్నారో, పరాయి ఆర్థిక పెత్తనం పోవాలని పోరాడుతున్నారో వారిని ఏవో పొరపాటులో దేశద్రోహులంటూ నిందించడం నిజంగా కోపకారం. మన దేశానికి రాలా విపత్కరంకూడా

పార్లమెంటులో ఇటీవల భారత వైశ్య సరిపడ్డు సమస్యపై చర్చ జరిగినప్పుడు ప్రధాని నెహ్రూ కమ్యూనిస్టులపై ఇటువంటి నింద ఒకటి వేసిన్నా మనకు కైపున మాత్రం నుత్త కంపెనీలు మన జాతీయ గౌరవాన్ని మంటగలుపుతూ మన సార్వభౌమాధికారాన్ని ధిక్కరిస్తూ మన దేశంలో మనమాటే చెల్లుబడి కాకుండా చేశాయి మన ప్రభుత్వం శుద్ధిపరచమని చెప్పిన సోవియట్ క్రూడాయిలును విదేశీ నుత్త కంపెనీలు ఏ పాటులో తిరస్కరించాయి? "ప్రస్తుతం ఉన్న యంత్రాలశక్తి, ఈ అదనపు క్రూడాయిలును శుద్ధి చేయడానికి సరిపోదు గనుక ఉత్పత్తిశక్తిని పెంచడానికి అనుమతియివ్వండి, అప్పుడు అలాగే చిస్తాం" అని ఈ కంపెనీలవారు అన్నారు ఈవిధంగా పోటీపెట్టి మన దేశంలో తమ పెట్టుబడిని ఎక్కువ కాకుండానికి, పరిశ్రమపై ఇంకా పెత్తనం కొనసాగించడానికి వీరు ఈ ఎత్తు ఎత్తారు.

బర్మాషెల్, కాల్టెక్స్, స్టాన్‌వాక్ శుద్ధికర్మాగారాలు సమర్థవంతమైనవని ఏడాదికి 60 లక్షల టన్నుల క్రూడాయిలును శుద్ధి చేస్తున్నాయి తృతీయ ప్రణాళిక ఆఖరుకు మన నూనె అవసరం 18 నుంచి 40 లక్షల టన్నులవరకు పెరుగుతాయని ప్రణాళిక సంఘం అంచనా

ప్రభుత్వరంగంలో నిర్మాణం ప్రారంభించిన బరౌనీ గౌహతి (అస్సాం) శుద్ధికర్మాగారాలు రెండూ రోజుకు 20 లక్షల 75 వేల టన్నుల క్రూడాయిలును శుద్ధిపరచగలవు అంటే ఇంకా 50 లక్షల 25 వేల టన్నుల క్రూడాయిలును శుద్ధిపరచడానికి కొత్తగా అవకాశాలు కల్పించుకోవాలి ఇందుకు లేదంటే రు 60 కోట్లు అవుతుందని అంచనా

ఇప్పుడీ విదేశీనూనె కంపెనీల ఎత్తుగడ ఏమిటి? ప్రభుత్వం యీ అరవై కోట్ల రూపాయల విదేశీ మారకం ఖర్చు పెట్టి నష్టపోకుండా ఆ భారమంతా తానే మోస్తానని, ఆ 50 లక్షల 25 వేల టన్నుల క్రూడాయిలును శుద్ధి పరచడానికి తమ నూనె శుద్ధికర్మాగారాల ప్రమాణాన్ని విస్తరింపనీయాలని పేరిడియాడు

బర్మాషెల్ కంపెనీ వార్షిక సమావేశంలో చైర్మన్ పి. డి. ట్యూ ఏమంటున్నారో చూడండి

"తృతీయ ప్రణాళిక కాలంలో అదనంగా శుద్ధి చేయవలసిన 51 లక్షల 25 వేల టన్నుల క్రూడాయిలు ఇప్పటికున్న శుద్ధి కర్మాగారం శక్తి చాలదు ఒకవేళ దేశంలో క్రూడాయిలు లభించినప్పటికీ శుద్ధి పరచనిదే ఏమీ లాభంలేదు. ప్రస్తుతం ఉన్న విధంగా శుద్ధిపరచే మహాభారం లేదు. అందుచేత దీనికి ఒక్కటే తగిన పరిష్కారముంది అది ప్రస్తుతం దేశంలో ఉన్న శుద్ధికర్మాగారాల ఉత్పత్తిశక్తిని అధికపరచడం ఒక్కటే మార్గం. ఇందుకుగాను 1966 నాటికి ఏడాదికి 25 కోట్లు దేశానికి అదా అవుతుంది"

— ఆగస్టు 29, 1960 అర్థశాస్త్రం,)

### ప్రభుత్వ రంగానికి బరువు తగ్గుతుందట!

బర్మాషెల్ కంపెనీ ఛైర్మన్ (ప్రభుత్వరంగంమీద ప్రేమఒలకబోస్తున్నట్టుగా మాట్లాడుతూ "ప్రభుత్వ రంగం తమ మీద చదవకుండా అంగీకరించి ప్రయోగపరీక్షకు ఈ అవకాశం యిచ్చితే ఆ మేరకు ప్రభుత్వ రంగానికి బరువూ భారమూ తగ్గిపోతుంది" అని అంటున్నారు కాని అదే ఉపన్యాసంలో ఈ విదేశీ పెట్టుబడి దారుల ప్రతినిధి తమ నూచనను అంగీకరించకపోతే ఏమవుతుందో చూసుకోండి! అని మన్నన్నగా బెదిరింపు పుంజుకూడా గ్రూర భి చాడు

"ఈ దేశాలు ప్రయివేటు రంగంలోని శుద్ధికర్మాగారాలు విస్తరించడంవల్ల పరిస్థితి ఏమీ లేదు. అంటుచే ఈ డిమాండు రోజు రోజుకూ బలపడుతుంది .. ఈ విస్తరణ డిమాండు ఒక సవాలువంటిది ఈ సవాలును ఎదుర్కోకపోతే ఈ పరిశ్రమలోని ప్రతిదాన్ని విస్మరించి నిలబడాలి"

అంటే భారతదేశం తన శుద్ధి ప్రణాళికలో పెట్టిన నూనె అవసరాల దృష్ట్యా తమకు లాంకా తప్పనిసరి, కాబట్టి ఇందల్లా ఈ పరిశ్రమలోని తిష్ట వేసుకొని కూర్చున్నవారు పట్టూ

(మిగతా 7 వ పేజీలో)

"కావలయును"

మా కాలువలు విక్రయించుటకు పార్ట్ టైమ్ ఏజెంటు కావలయును వివరములకు ఉచిత కాపీల్కు వ్రాయండి

GIRSON KNITTING WORKS
LUDHIANA (100)

నాకాస్

నేటినుండి ఉబ్బసపు వ్యాధిలో బాధపడే నవసరంలేదు. ఈ వ్యాధి నిర్మూలనకుగాను 80 సం॥ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి, పరమ హంస క్రియలు మూలికలతో తయారైన ఆయుర్వేదపుచూర్ణం ఎంతెముండి వ్యాధికైనను నమ్మకమే బాధ నివారింపు జేయుటయేగాక కొంతకాలము సేవించిన తిరిగి చూపెట్టును.
1 బా॥ రు. 8-75 పోస్టేజి ప్రత్యేకం

ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ — 2

No Licence needed
American model REVOLVER

దొంగలనుండి మరియు శత్రువులనుండి మీ ఆస్తులను కాపాడుకోండి మీ ఇళ్లలోనూ, ప్రయాణములందు, వాహనములందు ఉపయోగపడును. తేలికగానుండి, మీరమిట్టు గొలుపు శాంతిలో మిమ్మల్నిమీ ఆస్తులను అపాయములనుండి రక్షించును

ధర రు. 8/- 1/- 15/-
25 గుండ్లు ఉచితము. ఎక్స్ట్రా 100 గుండ్లు రు 5/ అ లైసెన్సుఅవసరములేదు పోస్టేజి రు 2/-

ASHIAN WATCH HOUSE
25A, Anand Nagar,
Bombay - 26.

## వినోదం విజ్ఞానం

# చింపాంజీ

చింపాంజీ కోతులూ, మానవులూ మధ్య దశకు చెందిన జంతువని చెప్తారాయన దీని పెదవు మన మెదడులో మూడవవంతువుంటుంది. యితర జంతువుల కంటే ఎక్కువగా ఆలోచించడాన్కి వీలుగా అది నిర్మాణాన్ని కల్గియుంది యిది అనేక రకాల భావాలను ప్రదర్శించగలదు యితర జంతువులంటే వస్తువుకు వస్తువుకు మధ్యనుండేదూరాన్ని బాగా చూడగలదు. వస్తువుల ఐకాపులలో తేడాలు, రంగులు బాగా తెల్సుకోగలదు పరిశోధనాలయాలలో దీని తెలివితేటల్ని ఎన్నోవిధాల రీక్షించి చూచారు ఖాళీ పెట్టెలను ఒక గదిలో అక్కడక్కడా ఒడబేసి ఎత్తుగా అందకుండా పళ్ళు వ్రేలాడగట్టి ఆ గదిలో చింపాంజీని వుంచారు ఆపళ్ళు అందుకోడానికి పెట్టెలను ఒకదానిపై ఒకటి పేర్చి పళ్ళు అందుకోగలిగిన ఒకసారి తెల్సితే ఆ పనులను అనుకరించడం వీటికి బాగా తేలికనాతుంది.

సర్కస్‌లో యిది చేయుపనులు చాలా ఆశ్చర్యాన్ని కల్గిస్తాయి. సినిమాల్లో "జిప్సీ" అని పేరుగల చింపాంజీ ముఖ్య టులలో సమానంగా నటించి సినిమాను ఎంతో రక్తి కట్టించింది ఇది ప్రతి చిత్రానికి యితర ఖర్చులుపోగా లక్ష రూపాయలు యజమానికి సంపాదించి పెట్టింది.

ప్రతి జంతు ప్రదర్శన శాలలోనూ చింపాంజీ తప్పక వుండి వుంటుంది.

చింపాంజీ ఆఫ్రికా ఖండపుది దీని చర్మం రంగు నల్లగానో, లేక బూడిద రంగుగానో వుంటుంది. చర్మం నిండా వెంట్రుకలు జాస్తి మనుగుజ్జు శాలిలా కడుగగలదు నెట్లు జాగా ఎక్కగల దమే కాకుండా మనుషుల కొమ్మలకు దూకగలదు, వైత్రిజన కొమ్మలపై సూదులుట్టు కొంటుంది యిది నిద్రించడానికి ప్రతిరోజూ గూడు తయారు చేసుకోగలదు ఇది ఎండనుకుంటుంది విశ్రాంతి కోరకాయి

ఊడయాన్నే లేస్తాయి. ఆకులు, కాయలు, పండ్లు వీటి ముఖ్యాహారం గుంపులుగా నివసిస్తూంటాయి మనకు చింపాంజీ గుంపుకు నాయకత్వం వహిస్తుంది.

ఆడ చింపాంజీ 110 పౌనులకరకూ బరువు పెరుగుతుంది. ఎత్తు 5 అడుగుల వరకూ పెరుగుతుంది. అడవిలో 50 ఏళ్ళవరకూ బ్రతుకుతుంది. కట్టుబడిన చింపాంజీలు 85 ఏళ్ళవరకు బ్రతికి ట్టు రికార్డు వేశారు.

చిన్నతనంలో చింపాంజీలు ఎంతో ఆశ్చర్యకరంగా వుంటాయి. పెద్దయ్యాకాలదీ వీటికి అనుమానాలు ఎక్కువవుతాయి

చిన్న పిల్లలు-హుషారుగా ఆడుతూ కల్లంకు చేస్తూంటాయి. బుగిలిపోయి బోలుగా వుంటే చెట్ల కొమ్మలనుకొట్టి శబ్దం చేయడం వీటికి సరదా చింపాంజీ చేతికి క్రాడు అందింది దేనినయినా అదీ లాగుతుంటూ పోతే, దానికే ఎక్కువ బలం వున్నట్టు అర్థం అవుతుంది యీ పట్టులో దాని బలవుకంటే అయిదురెట్లు శక్తి చూపగల్గుతుంది

దీనిలోనుండి బాడఎక్కువ. బొటన వ్రేళ్ళు పెద్దదిగా బలిష్టంగా వుంటుంది అరచేతిలో మనచేతి మాదిరిగా గీతలు వుంటాయి.

ఆడ చింపాంజీ 4 అడుగుల ఎత్తూ, 90 పౌనుల బరువూ వుంటుంది ప్రతి సారీ 9 మాసాలు గర్భం ధరించి ఒక పిల్లను కంటుంది. ఆ పిల్ల 6 మాసాల వరకూ తల్లిపాలపై ఆధారపడుతుంది 15 మాసాల నాటికి పాలపళ్లు వస్తాయి 11 సంవత్సరాలకు పాలపండ్లు వూడిపోయి చింపాంజీకి యౌవ్వనం వస్తుంది

చింపాంజీని పెంచడం చాలాసరదా అయినప్పటికి పెద్దదు చింపాంజీ ఎంతో క్రమశిక్షణలో వుండడమే గాక, ఎంతో తెలివి తేటలతో మన భావాలను గుర్తించి ప్రవర్తిస్తుంది. యిది ఎంతో గాలాబు బిడ్డలాగ వుంటుంది

వీరపనేని కుటుంబరావు

## స్వీకారం

'లెనినిజం చిరస్థాయి అగుగాక'
వెల 75 న. పై

'ఆంధ్రప్రదేశ్ భూకమతాల గరిష్ఠ పరిమితి బిల్లు భిన్నాభిప్రాయం'
వెల న పై 25

'జాతీ వేజ్‌బోర్డు సిఫార్సులు-కార్మికవర్గ కర్తవ్యం'
వెల న. పై 25

ప్రజానీకంపై అదనపు పన్నుభారం'
రచన శ్రీ వై వి కృష్ణారావు
వెల. 15 న. పై

'కార్మిక వ్యతిరేక విధానాలను ఓడించండి'
(ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కార్యనిర్వాహకవర్గ సమావేశ తీర్మానాలు) వెల 25 న పై

'జీవన సమరం'
(కథలు) రచన బోస్ పోతిరాయ్
వెల రు 4-50

ఈ పై గ్రంథములు ప్రచురించిన ప్రకాశకులు. విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ-2

'అల్లుడుగారి ప్రతాపం'
(బాలవినోద కథలు)
రచన. శ్రీ జి వి కృష్ణ,
వెల రు 1

నిలయం
బాలచాదరఘాట్ హైద్రాబాద్-2

'కళా పూర్ణోదయము'
(రూపకము)
రచన, శ్రీ పరాశరం వెంకట కృష్ణమాచార్యులు ఆర్. బి యస్ కాలేజి పొన్నూరు. వెల రు 2.50.

'ఆధ్యాత్మిక వేదాంత గ్రంథము'
రచన శ్రీ యీదర గురుబ్రహ్మయ్య చౌదరి, తిణుకు.

'మన భాగోతమే'
రచన శ్రీ పెయ్యకాల వెంకటసుబ్బారావు పల్లిమన్సు. శ్రీ వెంకటేశ్వర బుక్ హౌస్, సహీఫా పి ఓ హైద్రాబాద్-24 వెల రు 1-25

'హృదయక్రతు'
(ఖండకావ్య సంపుటి)
రచన. శ్రీ కొవ్వలి లక్ష్మీనరసింహరావు, దుర్గాఅగ్రహారం, విజయవాడ-2
వెల రు 1—0—0

చదవండి! చదివించండి!!

రవాణా సమాచార్

ఎడిటర్: జిల్లేపల్లి వాస్కరరావు

ఆంధ్రప్రదేశ్ నందు రవాణా సమస్యలు, యాంత్రిక పరిశోధనలు చర్చించు ఏకైక మాస పత్రిక

వెల 25 న పై — సంవత్సర చందా రు 3/-

ఏజంట్లు లేనిచోట్ల కావలెను - ప్రకటన రేట్లకు వ్రాయండి (ఫోన్ 1087 మేనేజరు. "రవాణా సమాచార్" కాంగ్రెసు అపీసురోడ్డు, విజయవాడ - 2

తన కుటుంబానికంతకూ . .

ఓవోమాల్ట్

శ్రేష్టమైన అహారమని
ప్రియమైన తల్లికి తెలుసునుగా

CONTAINS
VITAMIN B, DIASTASE-
a digestive and MALTOSE

ఓవోమాల్ట్ లేబరేటరీ
సేలం జంక్షన్ — సేలం - 5